


"నాన్నా, రవీ! నీకు వచ్చే జీతం తక్కువేమీ కాదు కదరా, హాయిగా బతకవచ్చు కానీ, నా మాట విని నువ్వు అమెరికా వెళ్లకురా! నే ఒక్కర్తినీ ఉండలేను!" అంది శాంతమ్మ.

కొడుకు చెప్పిన మాట ఆమెను ఎంతో ఆందోళనకు గురిచేసింది. తను అనుకున్నది ఏమిటి, వాడు అంటున్నది ఏమిటి? భర్త వయస్సులో ఉండగానే పోయినా, మూడేళ్ల పసివాణ్ణి ఎన్నో కష్టాలు పడి పెంచి పెద్దచేసింది. తను, భర్త వాడి గురించి కన్న కలలను నిజం చేస్తూ రవిని ఇంజనీర్ చేసింది. ఉన్న ఊళ్లోనే మంచి ఉద్యోగం వచ్చినందుకు ఎంతో ఆనందించింది.

తనూ భర్తా ఎంతో అపురూపంగా కట్టుకున్న ఇంట్లో తనూ, కొడుకూ, కోడలూ, మనవలతో సుఖంగా ఉండవచ్చునని అనుకుంది. వాళ్ల నీడన సొంత ఇంట్లో తాను నిశ్చింతగా శేష జీవితాన్ని గడిపేయవచ్చనుకుంది. కానీ కొడుకు ఆలోచనే ఆమెకు బోధపడలేదు. మంచి జీతం వస్తున్న ఈ ఉద్యోగాన్ని కాదని పై దేశానికి ఎందుకు వెళ్తున్నాడో ఆమెకు అర్థం కావటంలేదు. మెల్లగా నచ్చచెప్పి ఆ ప్రయత్నం నుంచి కొడుకుని తప్పిద్దామనుకుంది ఆ తల్లి హృదయం.

"నాన్నా, రవీ! మనకు మాత్రం ఎవరున్నారు? నాకు నువ్వు, నీకు నేను. నా జీవితం సగం పైనే గడిచిపోయింది. ఇక నీ దగ్గరే గడపాలని ఉందిరా! నువ్వు పై దేశం వెళ్తే, నే ఒక్కత్తినీ ఎలా ఉండగలను?" ప్రాధేయపడింది.

"అమ్మా! ఇంత మంచి అవకాశం మళ్లీ ఎప్పుడో కానీ రాదే! అమెరికాలో నా స్నేహితుడు హెల్ప్ చేశాడు. పాస్‌పోర్టు ఎప్పుడో తీసుకున్నాను. ఇప్పుడు వీసా తీసుకుని నేను ముందుగా వెళ్లి అక్కడ ఉద్యోగంలో చేరాక నిన్నూ తీసుకువెళ్తాను. అంతవరకూ ఒకటి రెండేళ్లు ఎలాగోలా ఓపికపట్టు ... ఎంతలో తిరిగొస్తాయమ్మా రెండేళ్లు ... అక్కడకు వెళ్తే బోలెడు డబ్బు ... చక్కగా పెద్ద బంగళాయే కట్టుకోవచ్చు!" అన్నాడు రవి కలల్లో తేలిపోతూ.

"ఏమోరా, నాకు మాత్రం చాలా బెంగగా ఉంది."

"ఏమిటమ్మా మరీనూ, బెంగెందుకు? ఎంతమంది వెళ్లటంలేదూ విదేశాలకు? అందరూ నీలాగే అంటున్నారా?" నిష్ఠూరం ధ్వనించింది రవి మాటల్లో.

"ఛ! ఛ! అవేం మాటలురా! నువ్వు గొప్పవాడివి కావాలనే కదా నా ఆశ. నిన్ను కష్టపడి చదివించింది అందుకే. ఇన్నాళ్లూ తోడుగా ఉన్నావు. ఇప్పుడు ఒంటరిగా ఉండాలి కదా అని గానీ, అయినా ... వనజత్తా, శేషమ్మ పిన్నీ అందరూ ఇక్కడేగా ఉన్నారు. వాళ్లంతా నాకు సాయంగా ఉంటారులే!" సరిపెట్టుకుంది శాంతమ్మ బాధను దిగమింగుకుంటూ, కొడుకు ఆనందంగా ఉండటమే ఆమెకు కావలసింది.

సాయంత్రం తొందరగా పని ముగించుకుని రామాలయానికి వెళ్లింది శాంతమ్మ. కొడుకు దూరప్రాంతానికి వెళ్లటం ఆమెకు సుతరామూ ఇష్టం లేదు. అలాగని రవిని బాధపెట్టడం ఆమె అభిమతం కాదు. కోరికనేది పుట్టకనే పోవాలి గానీ, పుట్టిన తర్వాత ఆపటం తన తరమా! భక్తిగా రాముణ్ణి చూస్తూ, "తండ్రీ! దేవుడివైన నిన్ను కొడుకుగా పొందిన ఆ దశరథునికే తప్పలేదు కొడుకునుంచి వియోగం. ఇక సామాన్యురాలైన నాకెంత?" అనుకుంది. పూజారి ఇచ్చిన హారతి కళ్లకద్దుకుని తీర్థ ప్రసాదాలు తీసుకుని మెట్ల దగ్గర కూర్చుంది. ఆమె మనస్సు పరిపరివిధాల ఆలోచిస్తోంది. రవి వెళ్తే రెండేళ్లు తను ఒంటరిగా ఉండగలదా? ఆ తర్వాతైనా

కొడుకు వచ్చి తనని తీసుకెళ్తాడా? అయినా ... తనంత దూరం వెళ్లగలదా, దేశంగాని దేశంలో ఉండగలదా? ఏమిటో అంతా అగమ్యగోచరంగా ఉంది. ఆందోళనా, ఆలోచనల మధ్య నలుగుతున్న ఆమె ఒక్కసారి ఉలిక్కిపడి చూసింది "శాంతా!" అన్న పిలుపు విని.

"ఎవరూ?" అంటూ తల తిప్పి చూసింది తన ప్రమేయం లేకుండానే కారుతున్న కన్నీటిని చెంగుతో తుడుచుకుంటూ.

"నేను, శాంతా! కావేరిని."

"నువ్వా! ఎన్నేళ్లకు చూశానే నిన్ను! మీ ఆయనా, పిల్లలూ అంతా బాగున్నారా? అవునూ ... ఈ ఊరు ఎప్పుడొచ్చారూ?" అని అడిగింది స్నేహితురాలిని ఆప్యాయంగా.

ఆయన రిటైరై ఆరు నెలలైంది. సొంత ఇల్లు

'ఏమిటమ్మా ... ఎప్పుడంటే అప్పుడు సెలవ లుంటాయనుకున్నావా? అయినా అక్కడైనా ఒక్కర్తివే ఉండాలిగా! మాటిమాటికీ వెళ్లటం, రావటం అంటే మాటలా? ఎవరైనా ఇండియా వెళ్తుంటే వాళ్లతో వెళ్లువిగాని సరేనా!''



కాకుండానే వెళ్లిపోయారు. అంతా అక్కడే సెటిలవుతారట. ఇక మే మిద్దరమే ఇక్కడుండేది. అయినా, శాంతా! తరం మారింది. మనం చెప్తే వాళ్లు వింటారనుకోవటం అవివేకం. తల్లీదండ్రీ, పిల్లలు కలిసి ఉండటం, ఉన్నదాంట్లోనే తృప్తిగా జీవించటం మనతరం వాళ్లకి గానీ, వీళ్లకు కాదు. ఇలా ఒంటరిగా గడపటం నాకూ, నీకే కాదు శాంతా... చాలా కుటుంబాలలో ఇప్పుడు జరుగుతున్నదేనే! 'అమెరికాలో వృద్ధాప్యంలో తల్లిదండ్రులు

నైవేద్యం పెట్టింది. వారం రోజుల ముందునుంచే పిండివంటలు, పచ్చళ్లు పొట్లాలు కట్టింది. కొడుకుకు పదకొండు గంటలకు అన్నం పెట్టి అన్నీ కొసరి కొసరి వడ్డించింది. పన్నెండు గంటలకు రవి బొంబాయి బయలుదేరాడు. పెల్లుబుకి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ వీడ్కోలు చెప్పింది.

శాంతమ్మకు ఇల్లంతా బోసిగా అనిపించింది. భారమైన మనస్సుతో మంచంమీద వాలిపోయింది. మనస్సు దిటవు చేసుకుని మామూలుగా లేచి తిరగటానికి నాలుగు రోజులు పట్టింది శాంతమ్మకి.

# నే తప్పు చేసానా! జొన్నలగడ్డ రమాదేవి

ఇక్కడే ఉంది కదా, అంచేత ఇక్కడికే వచ్చేశాం. ఆ కన్నీళ్లు ఏమిటే?" అంది కావేరి లాలనగా.

"ఏమీ లేదు. రవిది మంచి ఉద్యోగమే కానీ, వాడు దాన్ని వదిలేసి అమెరికా వెళ్లిపోతాడుట. ఆ విషయం గురించే బెంగగా ఉంది!" అంది శాంత. ఆమెకు తెలియకుండానే దుఃఖం తన్నుకొస్తోంది.

"వెళ్లనీ, శాంతా! వాళ్లు పెద్దవాళ్లయ్యారు పూర్వం వాళ్లలా కాదు. వాళ్లకీ ఏవేవో ఆశలూ, ఆశయాలూ ఉంటాయి. కాదనటానికి మనమెవరం చెప్పు?" అంది.

"నీకేం కావేరీ, నీకు నలుగురు కొడుకులు. ఒకళ్లు కాకపోతే ఒకళ్లయినా మీ దగ్గరుంటారు. నాకు అలా కాదుగా, ఒక్కగా నొక్క కొడుకు. వాడు తప్ప నా కెవరున్నారనీ? ఈ వయసులో వాడి నీడన చల్లగా ఉందామనుకున్నాను."

"పిచ్చి శాంతా! నాకు నలుగురున్నా, నీకు ఒక్కడే ఉన్నా ఒకటేనే! నా నలుగురు పిల్లలూ ఇప్పుడు అమెరికాలోనే ఉన్నారు. పెద్దవాడు పెళ్లి చేసుకుని భార్యతో వెళ్తే, తక్కిన ముగ్గురూ పెళ్లి ఒంటరిగానే ఉంటారు. పిల్లలు వాళ్ల దగ్గర ఉండరు' అని వింతగా చెప్పుకునే మనం, ప్రస్తుతం ఆ వింతలోనే ఉన్నాం, శాంతా! మనస్సుని సమాధానపరుచుకునేందుకు కొంత సమయం పడుతుంది. తప్పదు మరి!" అంది కావేరి.

"ఇవన్నీ భగవంతుని లీల లంటావా కావేరీ?"

కావేరి నవ్వేసి, "సరే, ఎప్పుడైనా మా ఇంటికి రా!" అని తన చిరునామా ఇచ్చి వెళ్లిపోయింది.

కాస్త భారం తీరేవరకూ కూర్చుని మెల్లగా ఇంటికి బయలుదేరింది శాంతమ్మ.

రవి అమెరికా వెళ్లేరోజు రానే వచ్చింది. ముందురోజు రాత్రి శాంతమ్మకు నిద్రే కరువైంది. ఏమిటో తెలియని బాధ! తనకు దూరంగా కొడుకు అన్ని వేల మైళ్లు వెళ్తున్నాడంటే ఆమెకు చెప్పలేనంత దిగులుగా ఉంది. ఉదయాన్నే లేచి రవికి ఇష్టమైనవన్నీ చేసి దేవుడికి పూజ చేసుకుని

నెలకోసారి ఉత్తరం రాస్తానని కొడుకు చెప్పినా, ప్రతిరోజూ ఉత్తరంకోసం ఆత్రుతగా ఎదురు చూసేవి ఆమె కళ్లు.


రెండేళ్ల తర్వాత రవి తల్లి దగ్గరకు వచ్చాడు. దొరబాబులా ఉన్న కొడుకుని చూసి ఎంతో సంబరపడింది తల్లి. ఓ నెలరోజుల లోపలే తల్లికి వీసా తీసుకుని అమెరికా బయలుదేరాడు రవి. మూడు నాలుగు విమానాలు మారి సుమారు ఇరవై రెండు గంటలు ప్రయాణం చేసింది శాంతమ్మ. ప్రయాణం అంతా ఆమె భయంగా కొడుకును గట్టిగా పట్టుకునే కూర్చుంది. ఆఖరికి కొడుకు ఉంటున్న ఊరికి చేరుకున్నారు టాక్సీలో. తన ఫ్లాట్‌కు తల్లిని తీసుకువచ్చాడు రవి. నెమ్మదిగా కారు దిగిన శాంతమ్మకు విశాల ప్రపంచంలోకి అడుగు పెట్టినట్లనిపించింది. నెమ్మదిగా మెట్లు ఎక్కి కొడుకు ఫ్లాట్‌కు వచ్చింది. సామానంతా నేలమీద పెట్టి రవి తలుపు తీశాడు. శాంతమ్మ కొడుకుతోపాటుగా లోపలకు వెళ్లింది. ముందున్నహాలు దాటి గదిలోకి వెళ్లారు.

## అలాగా రాణీ?

"స్కూల్ చదివే రోజుల్లో ఓ అబ్బాయిని తెగ ప్రేమించేదాన్ని. అది తలుచుకుంటే ఇప్పటికీ పొట్ట చెక్కలయ్యేలా నవ్వొస్తుంది. అసలు అతన్నెలా ప్రేమించానో నాకిప్పటికీ అర్థం కావడంలేదు. గుర్తొచ్చి, నవ్వుకుంటూంటా. నా ఫ్రెండ్స్ 'ఏమిటీ, నీలో నువ్వే నవ్వుకుంటున్నావు, నీకేమైనా పిచ్చి పట్టిందా?' అని అడుగుతూండేవారు" అంది రాణిముఖర్జీ.

మరి ఇప్పటికీ అతన్ని ప్రేమిస్తూందా? "ఇప్పుడా? చిన్నప్పుడంటే ఏదో తెలీక. అపలు మీకో విషయం తెలుసా? పుట్టిన ప్రతి మనిషీ చిన్నప్పుడు చదువుకునే రోజుల్లో ఎవరో ఒకర్ని కచ్చితంగా ప్రేమిస్తారని ఎక్కడో చదివినట్టు గుర్తు. అలా చూస్తే చిన్నప్పుడు మీరు కూడా ఎవరో ఒకర్ని ప్రేమించే ఉంటారు!వ అని నవ్వుతూ ఫినిషింగ్ టచ్ ఇచ్చింది రాణిముఖర్జీ. అమ్మో! మొత్తానికి తెలివిగలదే!

**007**



గదిలో మంచంమీద పడుకుని ఉన్న అమ్మాయిని చూసి శాంతమ్మ గతుక్కుమంది. "రవీ! ఎవర్రా ఆ అమ్మాయి?"

"ఎవరో కాదు, నీ కోడలు రోజీ!" అన్నాడు రవి.

"మరి నాతో ఇప్పటివరకూ చెప్పలేదేం?" అంది ఆశ్చర్యంగా.

"చెప్పేదేముందమ్మా, నీకు. ఏకంగా చూపిద్దామనే ఇక్కడకు తీసుకువస్తే! ఆమె నాతోటే జాబ్ చేస్తోంది. ప్రేమించుకున్నాం, పెళ్లి చేసుకున్నాం!" అంటూ 'అన్నం తిన్నాం' అన్నంత మామూలు విషయంలా చెప్తున్న కొడుకుని విస్తుపోతూ చూసింది.

"కమాన్ రోజీ! లుక్ హియర్!" అంటూ భార్యని లేపాడు.

రోజీ లేచి అత్తగారిని చూసి చిన్నగా నవ్వుతూ, "హాయ్!" అంది.

ఏమనాలో తెలియనిదానిలా తెల్లబోతూ నిల్చుంది శాంతమ్మ. రవి చేసిన పని ఆమెకు ఆవేదన కలిగించింది. అయినా వాడికిష్టమైన అమ్మాయిని వాడు పెళ్లి చేసుకున్నాడు. తను చేసేదేముంది? ఎప్పుడైనా, ఎక్కడైనా వాడు సుఖంగా ఉండటమేగా తనకు కావలసింది అనుకుని తనకు తానే సర్దిచెప్పుకుని దణ్ణమైనా పెట్టని వాళ్లని మనసులోనే దీవించింది.

"అమ్మా! డిన్నర్ చేద్దాం, రా! మళ్లీ రేపు తొందరగా లేచి ఆఫీసుకు వెళ్లాలి!" అన్న కొడుకుతో, "ఇంకా నేను స్నానం చేయాలి కదరా!" అంది.

"అన్నీ ఉన్నాయి గానీ, నువ్వు త్వరగా రామ్మా!"

కాళ్లూ, చేతులూ కడుక్కువచ్చి టేబుల్ ముందు కూర్చుంది. పింగాణీ ప్లేటులో ఉన్న బ్రెడ్, జామ్, పళ్ల ముక్కలు చూసి గతుక్కుమంది.

"ఇదేం భోజనంరా, చక్కగా అన్నం, కూర, పచ్చడి చేసుకోక! క్షణంలో నేను వంట చేస్తానుండు!" అంటూ లేవబోయింది.

ఫక్కున నవ్వాడు రవి. "బాగుందమ్మా! రోజీ అన్నం తినదు. తనకివే ఇష్టం. ఇక్కడకు వచ్చిన తర్వాత నాకూ ఇవే అలవాటైపోయాయి. ఈ పూటకు ఇవే తినేయ్. కావాలంటే రేపు అన్నం వండుకుందువుగాని! అయినా నాలుగు రోజులు తింటే అదే అలవాటైపోతుంది!" అంటూ తినటం మొదలుపెట్టాడు.

శాంతమ్మకు మింగుడు పడలేదు.

చాలా విషయాలలో తానక్కడ ఇమడలేనని మరునాటి నుంచే తెలుసుకుంది శాంతమ్మ. పొద్దున్న ఏడుగంటలకల్లా తయారై ఏవో 'సీల్స్' కొన్ని పాలల్లో వేసుకుని తిని, ఏడున్నరకల్లా కొడుకూ, కోడలూ ఎవరి ఆఫీసుకు వాళ్లు వాళ్ల కార్లలో వెళ్లిపోతారు. మళ్లీ రాత్రే వాళ్లు రావటం. శాంతమ్మకు ఏమీ తోచేది కాదు. తను చేసిన వంట తనొక్కత్తే తినేది. ఏ రోజు బట్టలు ఆ రోజు ఆరేసుకునేందుకు కూడా లేదు. వారానికి ఒకసారి వాళ్లే మిషన్‌లో వేసుకునేవారు. ఇల్లు తుడుద్దామన్నా చీపుర్లుండవు. మిషన్‌తోనే చేయాలి. అంచేత శాంతమ్మకు ఏ పనీ లేక తోచేది కాదు. ఒక్కత్తీ బిక్కుబిక్కుమంటూ కూర్చోవలసి వచ్చేది. ఇరుగు పొరుగు అంటూ ఉంటారు కానీ, ఏనాడూ తలుపు తెరచి పలకరించరు. కిటికీలు కూడా తెరవనివ్వడు కొడుకు. చల్లదనం కావాలన్నా, వెచ్చదనం కావాలన్నా యంత్రాలే. ప్రకృతిసిద్ధమైన వాతావరణం కరువైపోయింది. రాత్రి కొడుకూ, కోడలూ వచ్చినా ఓ పదిహేను నిమిషాలు

